ఆది మనం గ్రహించవలసిన సత్యం. ఆచరించవలసిన ధర్మం. 'ధర్మం ఏమిటో నాకు స్పష్టంగా తెలుసు... కాని ఆది నా స్వభావంగా స్థిరపడటం లేదు. అధర్మం గురించీ నేను బాగా ఎరుగుదును... అయినా అది నా నుంచి దూరం కావడం లేదు' అన్నాడు మహాభారతంలో సుయోధనుడు. మనలో చాలామంది పరిస్థితి నిజంగా అదే. దుర్యోధనుడు చెప్పాడు. మనం చెప్పడం లేదు. అంతే తేడా!

మృత్యువు సంగతి దృష్టిలో పెట్టుకొని, మన పని మనం చేసుకుంటూనే పోవాలి. ఆది మనం గ్రహించవలసిన సత్యం. ఆచరించవలసిన ధర్మం. 'ధర్మం ఏమిటో నాకు స్పష్టంగా తెలుసు... కాని ఆది నా స్వభావంగా స్థిరపడటం లేదు. అధర్మం గురించీ నేను బాగా ఎరుగుదును... అయినా అది నా నుంచి దూరం కావడం లేదు' అన్నాడు మహాభారతంలో సుయోధనుడు. మనలో చాలామంది పరిస్థితి నిజంగా అదే. దుర్యోధనుడు చెప్పాడు. మనం చెప్పడం లేదు. అంతే తేడా!

కురుక్షేత్ర సంగ్రామానికి ముందు ఎన్నో సందేహాలు చుట్టుముట్టాయి అర్జునుణ్ని. దుఃఖం ఆవరించింది. కృష్ణుడు కనికరించాడు. స్వధర్మాన్ని గుర్తుచేశాడు. కర్తవ్యాన్ని వివరించాడు. మన జీవితమూ ఒక యుద్ధమే. సందేహాల విషయంలో మనమూ అర్జునులమే. అప్పట్లో సుయోధనులకు ఋషులు, అర్జునులకు అవతారపురుషులు ఏం చెప్పారో... వాటినే మనం ఇప్పుడు అధ్యాత్మిక గ్రంథాల ద్వారా వింటున్నాం, తెలుసుకుంటున్నాం. ఆచరిస్తే అర్జునులమవుతాం. పెడచెవిన పెడితే దుర్యోధనులం అవుతాం. 'ఇక ఏడు రోజులే బతుకుతావు' అన్నప్పుడు- పరీక్షిత్తు భయంతో ఏడుస్తూ కూర్చోలేదు. భాగవతాన్ని వినడం ద్వారా- చనిపోతున్నాననే స్థితి నుంచి తేరుకొని తానే శరీరాన్ని విడిచి పెడుతున్నాననే నిశ్చింతను సాధించాడు. పరీక్షిత్తు కన్నా చాలా ఎక్కువ సమయమే మనకు లభించింది- అర్థం చేసుకోగలిగితే!

– ఎర్రాప్రగడ రామకృష్ణ